# వర్ధమాన మహావీరుఁడు

(పద్య గద్య కావ్యము)

శ్రోతవ్య స్సౌగతో ధర్మః కర్తవ్యః పునరార్హతః
వైదికో వ్యవహర్తవ్యో ధ్యాతవ్యః పరమః శివః

వినదగును బుద్ధధర్మము
పెనయుగు జిన ధర్మమాచరింపఁగ వలయున్
వినువవలె వేద ధర్మము
ఘనయును ధ్యానింపవలయు నఖిలేశ్వరునిన్
[అని పెద్దల సూక్తి]

చర్ల గణపతిశాస్త్రి

- 5-00

ప్రతులు 500

1988

ఆంధ్రా ఆర్టు ప్రెస్

విశాఖపట్నం-1.

ప్రతులకు

చర్ల గణపతిశాస్త్రి

కిర్లంపూడి లేఔటు

విశాఖపట్నం - 3

# వర్ధమాన మహావీరుడు

## విషయసూచిక


తీర్థంకరులు—జైనమతము

ఋషభుని చరిత్రము

| | | పుట |
|---|---|---|
| | 1వ అధ్యాయము | |
| 1 | బాల్యము | 1 |
| 2 | అహింస – ఆహారము | 2 |
| 3 | అరిషడ్వర్గజయము | 2 |
| 4 | హింస–వీరుల కర్తవ్యము | 3 |
| 5 | సౌందర్యోపాసన | 3 |
| 6 | అమాయక భావము | 4 |
| 7 | ఆదరణ | 4 |
| 8 | వర్ధమానుని అభయత్వము | 5 |
| 9 | సకలజీవ కారుణ్యము | 6 |
| 10 | మౌనసంకేతము | 7 |
| 11 | విద్వాంసుని ప్రశ్నలకు సమాధానము | 8 |
| 12 | పరిస్థితులమార్పు | 8 |
| 13 | వివాహప్రసంగము | 9 |
| 14 | తల్లిమాటకాదనలేక వివాహమున కంగీకరించుట | 10 |
| | 2వ అధ్యాయము | |
| 15 | వర్ధమానుని వివాహము | 12 |
| 16 | వధూవరులం జూచు పురసుందరుల విలాసచేష్టలు | 18 |
| | 3వ అధ్యాయము | |
| 17 | యశోదా వర్ధమానుల విహారములు | 24 |
| 18 | వసంత ఋతువర్ణనము | 28 32 |

4 వ అధ్యాయము

| | | |
|---|---|---|
| 19 | తత్త్వపరిశీలన     33 అంకెకు బదులు | 49 చదివది |
| 20 | వైరాగ్యోదయము | 49 |
| 21 | జీవికి జీవికన్నమా? | 50 |
| 22 | జీవహింస తప్పదా | 52 |
| 23 | తప్పనిహింస అహింసక | 53 |
| 24 | తిండిలోనేకాక బట్టలోను బతిలోను అహింసయే | 53 |
| 25 | అతివృష్టికి అనావృష్టికి పరిహారము | 54 |
| 26 | పాలు పండ్లు | 54 |
| 27 | వంట అనవసరమే | 54 |
| 28 | చేసినవి అనుభవింపక తప్పదు | 55 |
| 29 | విద్యలు కూటికా | 56 |
| 30 | మానవుడు తిండికై తంటాలు పడరాదు | 57 |
| | అయిదవ అధ్యాయము | |
| 13 | వర్ధమానుని గృహత్యాగము | 58 |
| 32 | వర్ధమానుని సహన పరీక్ష | 61 |
| 33 | దిగంబరమా - శ్వేతాంబరమా | 64 |
| 34 | గొల్లవాడు వర్ధమానుని చెవిలో సీలకొట్టుట | 64 |
| 35 | మౌనతపిత | 65 |
| | ఆరవ అధ్యాయము | |
| 36 | ఉపద్రవ సహనము - ప్రచారము | 66 |
| 37 | దేవుని అస్తిత్వము | 68 |
| 38 | సర్వమత సిద్ధాంతము | 69 |
| 39 | శిష్యులకు ఉపదేశము | 70 |
| 40 | శిష్యులదీక్ష - వర్ధమానుని నిర్వాణము | 73 |
| 41 | సత్యాహింసల ఆచరణ | 73 |
| 42 | సిద్ధాంతాచరణ | 74 |

భగవానుఁడు

# వర్ధమాన మహావీరుడు

(అహింసామూర్తి)

## మొదటి ఆశ్వాసము

వాక్యము

మున్ను చైత్రశుద్ధ నవమి పుణ్యతిథిని
నాఁడమి సత్యవ్రతమును రాముఁడు ధరించె
ధరణిఁ జైత్రశుద్ధ త్రయోదశిని పుట్టి
వర్ధమానుఁ డహింసావ్రత బద్ధుఁడయ్యె 1

ఆతనంబొందు తఱిన్ పురంబు ఫలపుష్పాలన్ మణిశ్రీలతోన్
ధనధాన్యంబుల వర్ధమానమయి యానందించుటన్ మెచ్చి హె
చ్చిన హర్షంబున తల్లిదండ్రి త్రిశిలా సిద్ధార్థు లాపుత్రుకిన్
గని భావించిరి వర్ధమానుఁడను సత్యార్థంబయౌ నామమున్ 2

తియ్యమామిడుల చిగుళ్ తిని గళమెత్తి
కోయిలలింపుగా జైయొనర్చె
ఉద్యానవీథుల నొయ్యారమొలికించి
నెమిళులు నృత్యభంగిమల చూపె
కొలని పద్మవనాల నెలరాచయంచలు
గళపు వంపులతో షికార్లుచేయు
ఆకుపచ్చని చీరలల్లనఁ జేరాడ
నెఱుపు మోములఁ జిల్కలింపుగుల్క 3

మలయమంద సమీరములలసి వాల
తరుల లతికలు హాయిగ శిరములూప
ప్రకృతి సుందరి పులకించి పల్లవింప
నుల్లసిల్లెడి భూమాత యొడలు మించె 4

ప్రకృతి పులకించ సిద్ధార్థపార్థివుండు
అమరి చేయించు వివిధోత్సవములతోడ
వర్ధమానుఁడలరి శుక్లపక్ష చంద్రుఁ
డటు వృద్ధి వర్ధమానుండయ్యె నళినిగతుల 5

### అహింస–ఆహారము

పాలు త్రాగును తల్లరపాలు గ్రోలు
లాగికొని వేగ మధుర ఫలాలు తినును
అప్పుఁగారాల భక్ష్యములూరఁగాయ
నోటముట్టఁడు పెట్టినందోయి కుమరుఁడు 6

పుష్పపుట్టినతోనె పుడమిలో నెల్లెడ
పరిమళంబులువెదజల్లినట్లు
ఉదయించినంతనే యుర్విపైఁ జంద్రుడు
వెండివెన్నెల చిందిపైచినట్లు
కంటికిఁ గనిపించినంతనే సూర్యుండు
అంధకారము త్రోసి యడచినట్లు
పిలపీచుటతోనె విశ్వాన వాయువు
ప్రాణంబు మేనెల్లఁ బులిపినట్లు 7

పెరుగుచునె వర్ధమానుఁడు విశ్వమందు
గుణములన్ జల్లి సుఖములఁ గూర్చి తమకు
వరఁచి హాయిని గూర్చుచుఁ బ్రోచితతుల
మీరఁజేసి యుండఁ హృదిన్ బాఁగోరియు 8

### అరిషడ్వర్గజయము

అరులఁగెల్చి మహావీరుఁడగును సుతుడు
అని భవిష్యత్తు చెప్పిరి జ్యోతిషికులు
తనుఁజెడుముడి వీరులఁ గెల్చుటకునుగాక
తలఁచె, లో శత్రుగెల్పుటక్ తలఁచఁడయ్యె 9

కోతిమిత్రుఁడుఁ గూడియాడుటయేగాని
  తాను వారినిగెల్వఁబూనఁడెపుడు
సకలవిద్యలలోన సారమెఱుఁగుఁగాని
  వాదవివాదాలఁ బరుగులిడఁడు
వ్యాయామశాలల బలము చూపఁడు గాని
  ఆత్మధైర్యమునందు నలసిపోఁడు
తెలియని విద్యలఁ దెల్పుకొనుటగాని
  ఆచరణను వెనుకాడఁబోఁడు 10

## హింస—వీరులక్షణము

శక్తియున్నపుడోర్పుండె శౌర్యమనును
హింసచేయుట వీరులక్షణమనుట
దీనికైనఁ బ్రతిక్రియ ద్వేషమనుచు
తాను బాలుఁడయ్యును వర్ధమానుఁడెపుడు 11

ఎవరైనన్ సఖులాటలాడుచునపుడున్ హెచ్చైన సంతసంబుతో
కపియుం గొల్చిన, దాయవాడినను శిక్షించెంచి కోరాడినన్
కపియందగ్గదు వెన్కతీయఁడును శిక్షించెడి నధైర్యముతో
నవుచున్ నిల్చి వసించునట్టి ఘనుగన్ గాంచుస్ గిరీంద్రంబుటల్ 12

## సౌందర్యోపాసన

పువుదోటన్ బనియొక్కయప్డు తరులన్ బూలందుఁ గుంద్రముగా
సకలం జిక్కిన రంగురంగుల బతియుండాలు సందాన నుం
డి, తెలాతంతిన వాడి వల్లదనముల్ నిర్మాణముల్ గైకొనుచు
ట్ల విలోకించుచు రాముఁడుండెపుడు గంద్లే మీనె తన్మయుడున్ 13

పూలతోట రాలియువాడు పూలతీర్థ
తలఁచి యాలోచనా మగ్నతను వహించి
యంతయుండాలు తావుల నింతలోన
నేల రాలిపోవునని తన్మయుడనిందు 14

ఒకమాఱాటల పాటలన్ మునిగియెంతో మున్పుపోవున్ మదిన్
ఒకమారేదో తలంపు రాగమదిలోనూహించుచున్ నిల్చు, నిం
కొక మాఱాతఁడు బాల్యచాపలముతో నూరించు నెయ్యుండ్రఁ, వే
ఱొక మాఱెంతటి పెద్దలైనఁ గనకే యున్నట్టి చింతల్ గనున్ 15

### అమాయకభావము

వర్ధిల్లు అమాయక భావము
బుద్ధి ప్రశాంతిగ, బాలసూను జనించున్
తల్లిని పుట్టిన బుద్ధులు
వర్ధిల్లును నెద యునను భావన పెదలున్ 16

మెత్తనగు పూలరేకల గుత్తగాను
అందములు చింద వానిఁ జిందుగూర్చు
రంగుల గులాబిపూవులు వన్నెలి విరియ
గుసగుసలుపోక నింపారు గొనకతండు 17

అంత యందాల పిదబల్లి యునగు విరుల
వరల యొయ్యారములు చూపు నంచలాడ్లు
అమల సౌందర్యమొలకించు విమల సరసు
లరసి యురయుచు మేనెల్ల మరచిపోవు 18

అందముచిందు చెందావల హాయినిగూర్చు పరిమళంబులన్
డెందము కదలింప మెయిని మురిపించు గులాబిపూలఁ జే
సౌందర్యఁగాంచి యింద్రియములున్నవో లేదను ట్లలోకి చా
నందమునన్ మునింగి పాయనంగ సమాధి పదంబు రేఁగదా 19

### — ఆచరణ —

కవిత మెచ్చుదు పాటలఁ గాంచి మురియు
భావుకుల భావమున్నమున్గి భావమందు
చెప్పుటయె కాదు చేయఁగాఁ జెల్లునందు
నాచరణలోనఁ జూపఁగా దాఁడెంచె 20

# తీర్థంకరులు – (జైనములు)

ఋషభుఁడు మొదటి తీర్థంకరుడు. ఋషభుని చరిత్రము భాగవతములోఁ గూడఁ గలదు. అతఁడు భరతాదులగు తన కుమారులకు రాజ్యాధికారమొప్పగించి తన ఆత్మను పరమాత్మతోఁ గలిపి సారథిలేని రథము వలెఁ బోవుచుండెను. దండముచేఁ దిప్పఁబడిన కుమ్మరివాని సారె ఆ దండమును తీసివేసినను త్రిప్పఁబడిన వేగముచే వేగము ఉన్నంత వరకు తిరుగునట్లు జీవాత్మ పోయినను శరీరము పూర్వపు వేగమునుబట్టి తిరుగుచు సరిగా నడపు జీవాత్మ లేకపోవుటచే సారథిలేని బండివలె వచ్చినదారి వెంబడిపోక ప్రక్కకు గోతులలో బడుచు లేచుచుండెను. అతఁడు పరమ హంసలకు మార్గదర్శకుఁడయ్యెను. పూర్వపు అలవాటు ప్రకారము చేయువాడి ఎవరైనఁ బెట్టిన అన్నమును గొంటివాడు పెట్టిన బెల్లపు రాళ్ళమీద తినుచు మార్గమునఁబడి నడుచుచుండు మల మూత్రములు మార్గముననే విడచును అతఁడు యోగి కావున ఆ మల మూత్రములు కొన్ని మైళ్ళ దూరము సువాసనలు వెదఁజల్లుచుండ వ్యాప్తి చేయువాఁడయి ఒకసారి కాలుచున్న అడవి లోనికిపోయి దహింపఁబడెను. ఇట్లు మొదట ఆత్మ పరమాత్మతోఁ గలియఁగా పిదప దేహ మందలి పంచభూతములు వాని తమతమ మూల భూతములతో లీనమైపోయెను. ఇది భాగవతములోని కథ.

ఇతనిని జైనులు ఇరువది నల్గురు తీర్థంకరులలో మొదటి తీర్థంకరునిగాఁ జెప్పెదరు. ఋషభునికి భరతుఁడు బాహుబలి మొదలగు కుమారులు గలరు. ఇతఁడు రాజ్యమేలుచు అసి (కత్తి) మసి (సిరా) కృషి (సేద్యము) విద్య (జ్ఞానము) వాణిజ్యము (వర్తకము) శిల్పము అను వానిలో ప్రజలకు శిక్షణ ఇప్పించెను. అసి ద్వారా క్షత్రియత్వము, మసి (సిరా) ద్వారా విద్యలు బ్రాహ్మణులకు బ్రాహ్మణత్వమును, వాణిజ్యము ద్వారా వైశ్యత్వమును, కృషి శిల్పములద్వారా శూద్రత్వమును ఏర్పడెను. ఋషభుని కాలములో భరతుఁడు రాజ్యమేలి పిదప రాజ్యమును వీడి వనమున తల్లిలేని లేడిపిల్లను పెంచి దాని వ్యామోహమున లేడియై పుట్టి రాలిపడిన ఆకులనే తినుచు చనిపోయి పిదప బ్రాహ్మణుని కుమారుడై జడునివలె మూగవానివలె చెవిటివానివలె ఉండెను. ఇతనిని నరబలిగా ఇవ్వ దొంగలు పట్టుకొనియుండి కాళికాదేవికి నరబలిపెట్టఁబోయెను. పిదప రహూగణ మహారాజు పల్లకీనెక్కి పోవుచుండ పల్లకీమోయు బోయలలో నొకఁడు జబ్బు

వత కాలము రాజ్యపాలనము చేసి ధ్యానస్థుడై యున్నప్పుడు భరతుని తల్లికిని మోక్షము ప్రాప్తినిగాం జేసిరి. అంత నితడు బాహ్యవృత్తి లేనివాడయి. పొరక వల్లములలో దిన్నగా నడువని కారణమున రాజులు బాధకలిగి మాటిమాటికి నిందింప "రాజా! నేను శరీరముకాను నీ నిందలు నాకు తగులవు అను భరతుని వాక్యముంబట్టి రాజు క్రిందకు దిగి అతనివల్ల జ్ఞానము బొందెను. అతని పేరనే మన దేశమునకు భరతవర్షమని పేరు గలిగినది. (భాగవతము)

ఇంక బాహుబలి తపస్వి. తపస్సుచేసి యితడు ముక్తుండయ్యెను భుజబలి అనికూడ ఇతనికి పేరు గలదు. ఇతనికి గోమటేశ్వరుడని పేరు ప్రసిద్ధమయ్యెను శ్రవణబెళగోళ అను కర్ణాటక రాష్ట్రమునం ప్రసిద్ధమగు కొండ 57 అడుగుల మూర్తి గలదు.

ఋషభుం డొకపాడి రాజసభలో నృత్యముగా నీలాంజన అను వ్యక్తి నృత్యము చేయుచుండగ చనిపోయెను. అది కనులారం జూచిన ఋషభునికి విరక్తి కలిగెను. ఇతండు దిగంబర దీక్ష గయికొనెను. ఇతండు కైలాసము దగ్గర ధ్యానియై యుండెను. ఇతండే జైన మతస్థులకు మొదటి తీర్థంకరుండని జైనులు. జైన గ్రంథములను తెలుపును.

| తీర్థంకరులు | తల్లిదండ్రులు | నిర్వాణస్థానము | జ్ఞానము |
|---|---|---|---|
| 1 ఋషభుడు — | | | |
| 2 అజిత నాథుడు | ప్రాత స్మరాజు జితశత్రువు, అయోధ్య రాణి విజయ | [illegible] | [illegible] |
| 3 సంభవ నాథుడు | జితారి, రాణిసేన | " | 14 ఏండ్లకు జ్ఞానము |
| 4 అభినందనుడు | సంవరుడు రాణిసిద్ధార్థ | " | 28 ఏండ్లకు |
| 5 సుమతి నాథుడు | రాజు మేఘుడు రాణి మంగళ | " | 20 ఏండ్లకు |
| 6 పద్మ ప్రభుడు | కౌశాంబిరాజు శ్రీధరుడు రాణి సుసీమ | కౌశాంబి | 6 నెలలకు |

శ్రీ



| | | | |
|---|---|---|---|
| 7 సుపార్శ్వ నాథుడు | రాజు ప్రతిష్ఠుడు రాణి పృథ్వీదేవి | వారణాసి | 9 నెలలు |
| 8 చంద్రప్రభువు | చంద్రనగర రాజు మహాసేనుడు రాణి లక్ష్మణ | చంద్రపురి | 3 నెలలో |
| 9 సువిధి నాథుడు | రాజు సుగ్రీవుడు రాణిరామ | కాకంది నగరి | 4 నెలలో |
| 10 శీతల నాథుడు | రాజు దృఢరథుడు రాణి నందాదేవి | భద్దిలపురము | 12 నెలలో |
| 11 శ్రేయాంసుడు | రాజు విష్ణువు రాణి విష్ణుదేవి | సింహపురి | 12 నెలలో |
| 12 వాసు పూజ్యుడు | రాజు వసుపూజ్యుడు రాణి సమానతి | చంపాపురం | 12 నెలలో |
| 13 విమల నాథుడు | రాజు కృతవర్మ రాణి శ్యామదేవి | కపిల పురము | 12 నెలలు |
| 14 అనంతనాథుడు | రాజు సింహసేనుడు రాణి సుయశ | అయోధ్య | 12 నెలలు |
| 15 ధర్మనాథుడు | రాజు భాను రాణి సువ్రత | రత్నపురి | 2 సంవత్స రాలు |
| 16 శాంతి నాథుడు | రాజు విశ్వసేనుడు రాణి అచిర | గజపురము | 12 నెలలు |
| 17 కుంథు నాథుడు | రాజు సూరుడు రాణిశ్రీ | " | 12 ఏండ్లు |
| 18 అర నాథుడు | రాజు సుదర్శనుడు రాణి దేవి | " | 3 ఏండ్లు |
| 19 మల్లి నాథుడు | రాజు కుంభరాజు రాణి ప్రభావతి | మిథిల | వెంటనే |
| 20 ముని సువ్రతుడు | రాజు సుమిత్రుడు రాణి పద్మావతి | రాజగృహము | 11 నెలలు |
| 21 నమి నాథుడు | రాజు విజయుడు రాణి విప్రాదేవి | మధుర | 9 నెలలు |
| 22 నేమి నాథుడు | రాజు సముద్ర విజయుడు రాణి శివాదేవి | | 54 రోజులు |
| 23 పార్శ్వ నాథుడు | రాజు అశ్వసేనుడు రాణి వామాదేవి (ప్రభావతి) | వారణాసి | |

4



ఇతడు పుట్టిన పుష్య కృష్ణ ఏకాదశి ఆదిల యోగములో పర్యంతము 18 ఏండ్లు సంచారము చేసెను. శ్రావణ శుక్ల అష్టమిని మోక్షము పొందెను.

మథనము

పూర్వులు ఆచరించి చెప్పిన ధర్మములు దేశకాలాంతరముల కాలాని లాభులు అనుసరించు జనులు సరిగా ఆచరింపక విపరీతముగా అధర్మమును ఆచరించుటచే దానిని సరిచేయుటకై తమ జీవితములద్వారా మహానుభావులు పద్ధతి నడచి చెప్పిరి. దానికి ప్రజలు ఆకర్షితులయి వారిని భక్తి నడచుచు వచ్చిరి. అది ఆ కాలపు వారికి ఎవరికిని విరుద్ధముగా తోచక ఆదరణీయములయినవి. కాని ఆ మహానుభావుల జీవిత సత్యములను ధర్మ మార్గములను తరువాత వారు సరిగా తెలిసికొనక గ్రంథములందు చేర్చిరి. మరియు ఇంకను స్మృతులు మతములు వచ్చినవి. ప్రచారముచేసి వానికి మతములను పేరు పెట్టిరి. అవి పరస్పరము విభిన్నముగా తోచుటచే వాదములు వానిని ఖండించుటకు గ్రంథములు వ్రాసిరి. సామాన్య ప్రజలు దాని యర్థము తెలిసికొనలేక భిన్నభిన్న మార్గ ప్రవర్తకులయి యొకరి నొకరు ద్వేషించుకొను స్థితికి వచ్చిరి. కాని ధర్మము దాని శాసనము శక్తిని తెలియరయిరి.

కాని మనము ఆ మహానుభావులు నడచి చెప్పినది సరిగా గ్రహించి వారి నడతలనే ఆధారముగా తీసికొని ఆచరించుచు ధర్మమును ఉపాసించెదము గాక.

ఇట్లు
బుధవిధేయుడు
చర్ల గణపతిశాస్త్రి

## వర్ధమాన మహావీరుఁడు

కాఁడు బాలుఁడు యువకుఁడున్ గాకపోఁడు
పెద్దయగు, పిల్లముద్దుఁగాఁడు పెద్దమనిషి
అన్ని లక్షణములు వట్టి నతనిలోన
నెల్లవారును తమవాని నెంతురతని 22

ఎందఱు పుట్టలేదు భువినెందఱు క్రీడలఁ దేలకుండి దె
ల్లెందఱు తిండిఁ దిర్గుచు వధింపుచు సత్యమెఱుంగలేద యా
యందఱివోలె బాలుఁడును నాయుధమాయుధ దివ్యతేజుఁడై, తా
నందము పొందుఁగాని యొక నవ్యత తోఁచెను లాఁడి బాలలో 23

భవనములందు మందిర విభాగములందున చిత్రలేఖలన్
వివిధ విచిత్రరూపములు తీర్పఁగ శిల్పులు చిత్రకారులున్
వివరముగా విరచితగమనించి యనంతరఘటములోని గూ
ఢ విమల భావసంపద యుతంబ గ్రహించుచు మెచ్చు నెమ్మదిన్ 24

### వర్ధమానుని యభయత్వము

రణము గావించు వీరుల ప్రతిమలరసి
ఒకఁడు రెండవ వానిపై నురికినాడ
పైఁబడుచుఁ గొట్టు, వటుగాక భయమువదల
అట్టి నిలవఁ గొట్టఁగలందె యనుచుఁ దలఁచు 25

చెప్పుటయె కాదు చేయఁగాఁ జెల్లు ననుచు
తక్క వర్తించుటయె కాదు తలపవలయు
మిగుల సువదేశములు చేయుమీఁద తాను
చేయకొరులపై భారము వేయునతఁడు 26

ఒకనాఁ డాడుకొనంగఁ దా సఖులతో నుద్యానమం దుండఁగా
నొకపాము ద్వేషకోపగుణ దంచె, కని నెయ్యుల్ దందఱున్ భీతితో
వికలత్వంబును గాంచి పోయిరి మహావీరుండభయుండ్లాతఁడిం
చుకయున్ విక్రియలేకయుణ్ణి నిలువన్ శౌర్యంబు హామెచ్చెనెన్ 27

వ  మఱియు నొక్కపరి యుదధినుండి చెదరి బెదరి యొక మదపుటే
నుంగు జనులపైఁబడ బోవు పరువెత్తుటఁజూచి వర్ధమానుఁడా మదగజంబు
దరి నిలువ నదియు నిలువంబడుటయు నందఱు నాశ్చర్యమునఁగన నది
కట్టువడియె.

అది మొదలుగ మహావీరుఁడందు రతని
నెల్ల మిత్రులు పిలువంగ నెల్లజనులు
పిలువసాగిరి యతని నా పేరుపెట్టి;
నాటినుండియు నదె పరిపాటియయ్యె  27

మనసమ్మున్ బొనరించుటన్ మనసునామంబొందు సామానసం
బున వర్తిల్లి మనుష్యుఁడయ్యు విషయంబుల్‌పై పెపీక్షించుచుం
డిన పోటన్ ఫలకామమున్ గనికపొ్రత్రేతల్ శ్రేష్ఠుఁ డ
య్యును నీలావెడుపేయు నందుఁ దలఁపోయున్ వర్ధమానుండెడన్  28

మనసో భూత భవిష్యదద్యతనసీమల్ దవ్వుచెంతల్ గనున్
కనులో ముందటనున్న దానిని కనున్, జాల్పతులో దానికం
టిన దానిన్ గ్రహియింపఁగాన మదిలోవెయొంచి సర్వేంద్రియా
ళను పూతంబొనరించి చేయనెపుడున్ రాట్పూనుఁడెంచున్ గనున్  30

కనువేళను వినువేళను
తినువేళను మాటలాడి తిరిగెడివేళన్
మనిచెడివేళను సతతం
బనిదానంబుగను వర్ధమానుఁడు మెలఁగున్  31

సకల జీవకారుణ్యము

మనుజా పచ్చికపై నడుగు ముందాపి మెల్లంగ వే
యుము, ఆ పచ్చిక నల్గిపోవును, నందున్నట్టి జీవానికి
మినిగష్టంబు ఘటింపదా యను ఏమీ పూనుకోయుంగ చె
ట్లను బాధన్ బడవేయుమున్, తినెదు నదున్ బొందు దంతోషమున్  32

మౌనసందేశము

పట్టు శిలాదిఁబోలు మనువచ్చికలై కృషి సేయుచేసినన్
కుట్టక నల్గి క్రుంగి యదికూడ దిదెవ్వరి ద్రొక్కకుండఁగా
నిట్టు లహింస పేర్మి కురిపించుచు మౌనముతోనె యుండి తా
గట్టిగ బోధసేయునది కర్మము నాచరణానఁ జూపెఁగా 33

మానసఁ జిమ్మి యందము అపారముగాఁ గురిపించుచున్ గులా
బీ సుమబాలు తామరలు నిట్ట సుమంబులు కోయు చేతికిన్
వాసనలన్ వెలార్చును బాగుగ నందములార మౌనసం
దేశములిచ్చుఁ జెట్లును నదీవనిగా నరముల్ వరాశ్రముల్ 34

ఇట్లు సమస్తమును మెత్తనై హత్తైదు చిత్తముతో పరికింపుచుఁ దానుచేయు ప్రతిపనిలోను చిత్తముంచి పరిశీలింపుచుండియు వయసగాఁ గుల్మక్రమాగతంబుగా వచ్చునలవాటులను మానఁదలఁచుచు మఱొక్కమారు వానికి లొంగి పోవుచు మనమున సంఘర్షపడుచు నేమి చేయవలయునో ఎట్లు ప్రాచీనముగుండి వచ్చినవానిని మాన్పవలయునో అని ఆలోచించుచు అప్పట మెలఁగు స్నేహితులతోను నిత్యము కృత్యములఁచేయు పరిచారికాబృందముతోను తర్కించుచు తల్లిదండ్రులకు ఈ విషయములఁ జర్చింప సంకోచపడుచుండును. అయినను ఈ వర్ధమానుఁడు ప్రతిదినము అనరించుచు వానిని మరల మరల స్మృతికిఁదెచ్చుకొనుచు—

పసిఁడి పళ్ళెములోని బహువిధ భక్ష్యము
  లెటు తయారగునో యోచించు నెపుడు
సింగారమునకయి చెండ్లు పూమాలలు
  నెట్లు గట్టిదరో ప్రశ్నించుచుండు
గురులుచెప్పు విషయాల్ కూలంకషముగా, వి
  చారించి మూలముల్ చర్చచేయు
పెద్దలు చెప్పెడి వివిధకథలలోని
  జయమెట్లువచ్చునో సరిగ నెఱుఁగు 35

తినునవియును సింగారించుకొనునవియును
  వినునవియుఁ గ్రోలునవియున్ గనునవియును
చెప్పునవియును తనియుటు చెప్పనేల
  అన్నియును చెప్పికొని మూలమరయు నతఁడు 36

### *విద్వాంసుని ప్రశ్నలకు సమాధానము

ఒకమారొక విద్వాంసుఁడు
వికట ప్రశ్నంబులడుగ విని వినియా యుద్ధా
వకుఁడు వర్ధమానుఁడు తా
నకుమారుం డిడె బుధుం డవాక్కయి పోవన్ 37

చదివెన్ పూర్వమహర్షి శాస్త్రకథలన్ చర్చించె శాస్త్రంబులన్
మెదిలెన్ దేశవిదేశ సంగతులతో మించెన్ కృతప్రక్రియన్
కదిపెన్ పూర్వవిచారధా విషయముల్ గావించె ధర్మంబులన్
చదివెన్ చిత్తములోని యద్భుతము లాశల్ వర్ధమానుండొగిన్ 38

### యౌవనము

ఎక్కడలేని యందముల నీతని మేనికి వచ్చిచేరె ను
న్నెక్కి మదించి తామ్రదరనుల్ కందళించెను, కందము శీ
ఘ్రెక్కెను చక్కసిక్కబెత నెకొని బాహులు జానులంటె న
మ్మిక్కిలి మింగెంబు పై కెగిరి యన్నిటినొక్కచు నేలలాక్యముల్ 39

యువతులెవాఁడు నల్ యువతులొ క్రిరియూరకనిల్చి చూచుచు
యువయువ నెన్ని వేశములనాగ గ్రహించుచు శిల్పులన్ గవుల్
ఎవరును చూడకే వలకరింపక పోవరు చీల చిక్కనన్
గవిసిన యెన్నగున్న వలెఁగాలిచి చూచెని యౌవనంబహో 40

ఆవయస మొక్కటొక్కటిగ నారసి కోసిడిచింది శిల్పులన్
కవులెవ రెట్టులో చెరిపి వ్రాయుదు చిక్కుగ గిసి యుక్తమై
యున్నఁకొకా వారలకె యుయ్యెదియుల్లతి యుప్పగింతమే
లవు, చేయుచోఁగమలమౌర గులాబిని చీల్చిచూచుటా 41

నయముండెల్ప ప్రవర్తమానుఁడుండన్ వర్ధమానుడొగిన్
ప్రియపుత్రుం డతిదంతుఁడిలా క్షత్రియున్ శిక్షార్థుఁడున్ మెచ్చియా
వయసుండాతిక దర్ప నిత్యయువు రూపాలక్ష్మి సౌందర్యమై
ల్లయు సౌశీల్యము మించుటన్ గుణగుణుల గావింత్రులోలోననే 42

*ఇందుగల విద్వాంసుని రూపమున వచ్చి ప్రశ్నలడుగ చెప్పిన యా సమాధానములే జైనేంద్ర వ్యాకరణ రూపము నొందెనని యందురు.

ఇంతటి వర్ధమానుఁ గను నీభువి యెంతటి పుణ్యభూమియో
యింతటి వర్ధమానుపిత లెంత యదృష్టము గన్న వారలో
యింతటి వర్ధమాను సఖులెంత పురాకృత భాగ్యవంతులో
ఇంతటి వర్ధమానుఁ గొనునింతియు నెంతటి ధన్యురాలహో 43

ఎపుడే విందులో యుత్సవంబులో మరేవ్వత్యాలా ప్రాసాదమం
దవ కక్ష్యాంతర సీమలన్ జరుగుచుండన్ వచ్చి బాధించినన్
ఆపుడా మిత్రులఁ గూడిపోయి కని లోనానందమున్ బొందుగా
ని, వనిం బూనితనంతఁ బోవఁ డెపుడేనిన్ వర్ధమానుండిఁకన్ 44

### పరిస్థితులమార్పు

ప్రతిజీవనంబు సదా పరిస్థితి వశంబై యుండియో పెద్దమా
నుతియోచించి యొనర్పు నాస్థితి శుభంబై యున్న నెవ్వాడు దు
ష్కృతి చేయందుగదా పరిస్థితుల నేయాపాత్రులౌ వారు సం
స్కృతి గావించిన నెంత యొప్పనుచున్ చింతించు రాట్సూనుడున్ 45

ఎవరేన్ వాదవివాదముల్ సలుప నందే యుండి యూహించు నె
య్యవి ధర్మంబులో వర్ధమానుఁ డవి నిత్యంబున్ సమర్థించు నె
య్యవి ధర్మంబుగ లోనఁ దోచునవి సామ్యంబార ఖండించు నె
య్యవి బోధింపఁగ రాక గూఢములో యవ్వాని బోధించెడున్ 46

కొందఱు వర్ధమానుని సుకోమల శీలము మెచ్చుకొందురెదన్
కొందఱు పొంగు సంగముల కూర్పుల తచ్చెరువొందు చుండ్రిఁకన్
కొందఱు తీర్పఁజాలని నిగూఢ సమస్యలు తీర్పుమెత్తు, రే
కొందఱొ కాకయేయొకరు గూడ నెఱుంగరు తత్కృతిః స్థితుల్ 48

### వివాహ ప్రసంగము—

వ. సుందరుఁడు యువకుఁడునగు వానిని జూచి యాతఁ డెవ్వతెను పెండ్లియాడునో యని లోకులనుకొనుట పరిపాటియై యున్నదిగదా! అట్టి యా యౌవన సౌందర్య సౌశీల్యాదులఁ గని లోకులు గుసగుసలు వోవుట చూచుచు పెండిలి పెండిలియను మాటలు అందఱినోట వెలువడఁగా.

పెండిలిమాట విన్నపుడొ చింతగఁజొచ్చును వర్ధమానుఁడే
పెండిలికేల తొందరలు విద్యలకాల మిదంచుఁదండ్రకున్
పెండిలి ముచ్చటల్ తనఁగ వేయక చెందును మాత, లోకులో
పెండిలి యెప్పుడెప్పుడని వేచెదరెక్కడలేని తొందఱన్ 49

పెండిలియాడు రాతమునుపే సఖులేమిటి బంధువులేమి యొ
క్కండను నూరకోక వెనుకాడ కడీవనిగాఁగతోడనే
యుండక దండలంబడుదు నందఱు తొందరపెట్టఁ దండ్రియుం
కుండఁగలేక కన్యకయి యూళ్ళు పురంబులు చూడసాగఁగా 50

సఖులొక్కండురు పెండ్లి సంగతుల ప్రస్తావంబు చేయంగ ను
న్ముఖతం జూపఁడు వర్ధమానుఁడింక నామోదమ్ము మాపంతయూ
సఖులింతో బలవంత పెట్టునెడలన్ మౌనంబు తోడన్ విన
మ్రముఖుఁడై యుండునుగాని విసుగుం బొందండు తానెప్పుడున్ 51

తల్లిమాటకాదనక వివాహమునకంగీకరించుట

తన మిత్రుల్ బలవంత పెట్టినను నాతన్ సమ్మతిన్ జూపఁడై
నను మాతాపిత లెగుదించి తనయున్ ప్రార్థించ నట్టారి ప్రా
ర్థనఁ గాదంచును త్రోసిపేయుతయుఁ బూర్ణాంగీకృతిన్ జూపకుం
డెను గాని తనతల్లి దైన్యము గనన్ శీతుండి యొప్పెన్ వెసన్ 52

ఎవరైతన్ మదిఁ తన్నుఁబుద్ధ్వొకొనిన్ వీక్షింపనేలేఁడె హె
చ్చువగన్ జూచుచుఁగుండి తానుభవించున్గాని యెన్నండు నే
రెవరిన్ బాధపడంగ నీతయునతే యొక్కెని తోగొట్టు న
ట్టి పుహాయంబులు చూచుచాఁడె బులనిట్లీతల్లిచింతన్ గనున్ 53

వర్ధమానమహావీరుడు [illegible]

తమ్ముఁగని పెంచి ప్రేమించు తల్లిదండ్రి
చిన్నఁబుచ్చుకొనుటను వీక్షింపలేక
వర్ధమానుఁడు ప్రీయు వివాహమునకు
విముఖుఁడయ్యు సుముఖుఁడయ్యెఁ బితలకొఱకు 54

పెండిలికొప్పుట విని సవయస్కులు
   కుప్పిగంతులు వైచి చప్పటిడిరి
ఈ వార్త యూరిలో నెల్లెడల కెక్కఁగ
   నూరివారలు చేసి రుత్సవములు
మన మహావీరుని కనురాని సుందరి
   యెంతదృష్టవతో యంచెంచి రెల్ల
రతని వివాహము వీక్షింపు మనమెంత
   ధన్యులమొ యనిరి తత్పురిప్రజ 55

అంత నెచ్చెలినుండియు స్వాత్మజాత
నా యశోద నియుదమని యాత్మ తలఁచు
సమరవీరుఁడనెడి రాజు శ్రేవణపతిని
పతియె వర్ధమానుఁడు పెండ్లికొడఁబడెనని 58


—o—

# వర్ధమాన మహావీరుడు

రెండవ యాశ్వాసము

(వర్ధమానుని వివాహము)

ఇది హర్షంబున నాలకించి కులమందెన్నైన మాణిక్యమై
యుదయంబైన యశోదయన్ సుతను నీ యుత్కృష్ట పుత్రుండు శే
లు దొవంబట్టగ నిత్తునందుఁ గబురుల్ తూర్ణంబుగా దూతచే
వదనన్ రాజుకు ప్రీతితో సమరవీరాఖ్యుండు పంపన్ వినన్ 1

సరెయని త్రిశలా సిద్ధార్థులరసి మెచ్చి
సమరవీర భూవరునకు జాబువంప
నాతఁడును మహానందమంది మూర్త
మునుచి పెండ్లి మహోత్సవమును పొనర్ప 2

ఆకసంబంటుచు వెలదు కేతువుఁ గట్టి
తెల్లని పట్టువాందిరిని గూర్చి
ఇంద్రధనువులు లెగురఁదోరణములు
వాకిళ్ళఁబూర్ణ కుంభములనిల్పి
ముత్యాలహారాలు మురుపుగ వ్రేలాడఁ
గామరుపూవుల గుత్తులమరదిద్ది
భవనాలఁ గక్కులఁ బలుతంగు రంగుల
ముత్యాల ముగ్గులు పొలుపుదీర్చి 3

అంతిపురినెగాక యఖిల పట్టనము న
వాగి వివాహ శుభమహోత్సవంబు
సమరవీరన్నపతి జరిపె సత్వరముగ
సుహృదయు ప్రతకు యశోద సుతకు 4

అపుడు వరాంగనలైన యామె చెలికత్తెలు ఆ కుమార్తెకు తలంటు బోయు సుగంధ తైలముపూసి సుగంధామలకపుఁ బిండితో నలుగుపెట్టి మణి కుంభములతో నభిషేకించిరి. స్నానమైన పిదప నీటఁదడిసిన వదనంబు పీడి శారదరాత్రి వెండివెన్నెలమబ్బోలె ఆమె తెల్లని యుండాలిదు పట్టుపుట్టమును దాల్చెను. సింగారింపులలో జాణలయిన యామె చెలియలు నాలుగింట్ల భవనంబున నామెను కూర్చుండఁబెట్టి రంగురంగులును, సువాసనలును, చిమ్ము పువ్వులు కురులందుఁ ముడిచి వివిధ భూషణంబులచే నలంకరించిరి. అపుడు ఆ తరలేక్షణకు నల్లని పట్టుకుచ్చులవంటి మెత్తనిది నునుపైన పెనుకురుల కొప్పుడిలో విచ్చిన మల్లెపువ్వులను తురుముఁగా నామె చెల్లాచెదరైన చుక్కలచే నిండియున్న కటిక చీఁకటి గల యాకసమువలె శోభిల్లెను. నుంత వంకరలగు కురులచే నామె మోముఁ దామర గ్రుమ్మరించు సౌరభంబుల కానవడి ముసరి వ్రాలిన తుమ్మెద బార్లవలె ప్రకాశించెను. సిందూరము రంగరించి యా పెండ్లికుమార్తెకుఁ బెట్టిన చేరు బొట్టుయును ప్రభుత్వాధికారము పొంది చెలాయించు మన్మథుని ప్రతాప బాలచంద్రునివలె భాసిల్లెను. ఆ కమలేక్షణ చెవుల వ్రేలుచున్న గజకబొందలను మూడులోకములను గెల్చిన మన్మథునికీర్తి కేతనములవలె విజృంభించుచుండెను. కస్తూరి పంకముచే చిత్ర చిత్రములుగఁ జెక్కునందు రచించిన రేఖావలయము చంద్రబింబ శ్రీల కురియు మబ్బుల గాలిలచే లోన మలినమైన యద్దమువలె నందముల గ్రుమ్మరించుచుండెను. నల్లని కాటుక పెట్టిన యా మీనలోచన కన్నులు మిగుల తీవ్రమైన హాలాహల పంకముపూసిన యనంగుని బాణమువలె మెఱసెను. ఇతరులకు సాధారణముగాని యొఱపుగలయామె మోవి యిది పంటకట్టిది లేని లత్తుకరంగుతో నింత యైశ్వర్యముఁ గురిపించుచుండెను. మఱియును

ముత్తెముల కుండలములతోఁ బొలుచు వధువు
క్రొత్త చిగురువ్వుచే ముద్దుగొలుపుమోము
రెండు పైపులఁగల పుండరీకములకు 5
నడుమఁ దనరు శరశ్చంద్ర దనము గెలిచె

ముత్తియముల సరంబులన్ మురువులీను
కంఠమునఁ దొప్పు వధువెంతొ కాంతులొలికె
ముత్తెపుం జిప్పలను శంఖములను వెలికి
గ్రక్కి వెలుఁగు సముద్రపు లహరివోలె 6

మంచి గంధపుఁబూఁత రచించమించి
నల్లయగురు రేకల నుల్లసిల్లు వధువు
మేను, యమునా తరంగాలలోను గలియు
మొదలు గంగానదియువోలె సొబఁగు మీఱఁగ 7

మెఱయు గుండ్రని ముత్యాల సరములొప్పు
విమలగాత్రి వక్షఃస్థల మమరియుండె
చెల్ల చెదరైన చుక్కల నుల్లసిల్లు
నస్తశైల శృంగంబును ననుకరించె 8

మూఁడు వళుల చేఁదగు నడుమునఁ దనర్చు
వక్షమున నూగు హారాలు వఱలుచుండె
జలపు జల్లులు కప్పిన శిక్కవేలును
మసలు నదివోలెఁ బెండ్లికుమార్తె వఱలె 9

మణుల మొలనూలిఁ జుట్టంగఁబడిన నడుము
దనరు నరపాలమౌళి యాతనయ యపుడు
వార్ధిమణి గర్భవేలచే వలయిత మగు
సైకతము గల్గు వసుమతి పరఁగుచుండె 10

ఎత్తయిన తొమ్ము పర్వత మెక్కుచున్న
మదనునికి నూతకట్టగాఁ బొదలుసట్టి
నీలిరంగు నిందీవర మాలవోలె
ఆమె నూగారుపంక్తి యొయ్యారమొలుకు 11

వెలలేని పైఁడినగల వెలఁదినాపె
పూవుగుత్తుల నదలింపఁ బోరె
అత్తుకర త్రికవె హత్తు నామెపదాలు
తీయెదంలోఁ దమ్మిదాయ గెలిచె
అందాలుగన వర్ధమరసెడి యా కాంత
పూర్ణశశి గల తూర్పు దిశమించె
హస్తాబ్జమునఁగాక స్వాంతాబ్జమందుఁబు
రోధనుల్ రక్ష సూత్రాదులిడిరి 12

ఇటు కుమారైను పెండ్లి యింపులెన్నొ
వెలయు సింగారములు దీర్చ, పెండ్లికొడుకు
రాక కొఱకు నమరవీరరాజు వధిని
గడుఁ గుతూహలత నెదురు గనుచునుండె 31

అంత నా రాజసూనుండగు వర్ధమానుడును జలకంబులాడి సుగంధము మేన నలంది ధౌత వసనంబులు దాల్చి లోకులలోచనముల నానందపెట్టు వివాహంపు టలంకారములకుం దగిన భూషణంబులు తల్లిదండ్రులను స్నేహితులను సంతోషపెట్ట ధరించి

బంగరు సన్నదారముల బాగుగా నేసిన పట్టుకండువా
హంగుగ వల్లెవాటుగ నొయ్యారముదాల్చి మెఱుంగు దీవియల్
రంగులు చిమ్మఁగన్ దగు శిరస్త్రముయుంబుల మేఘమాలచే
నింగివలెన్ విరాజిలుచు నెమ్మదికెంతయుఁ గూర్చె మోదమున్ 14

వృధుల వక్షస్థలంబున వ్రేలుచున్న
ముత్తెములమాలచే రాజపుత్రుఁడలరె
ఎఱ్ఱఁద వటియు దరినిట్టు వెలసియున్న
మెఱుఁగుఛాయ వదనుచేత మెరుపటుల 15

మధుర గంభీర తనువుర మనలు నతఁడు
కామరు వడగంపు ముత్తెపుఁ గుండలముల
నమరె సూర్యచంద్రుల మండలము లచేత
మురువుగానుండు మేరు భూధరముపోలె 16

మంచి గంధంబు అలఁదఁగ మించె వరుఁడు
అలఁతి యొంద నెఱ్ఱని యుదయాద్రిపోలె
గైరికాది ధాతులలను గజముపోలె
వంజ కెంజాయ వర్ధిన చంద్రుఁబోలె 17

మణుల భూషణముల దాల్చి మహితుఁడతని
అద్దమునఁ బ్రతిబింబించినట్టి బొమ్మ
భానుమండల మధ్యస్థుడైన పూరు
షోత్తమునివలె శోభల నొంది వెలిఁగె 18

మిత సమాజమౌ నతని శరీర కాంతి
భూషణంబయి యెంతయు బొలుపులీనె
ఇతర మాణిక్య భూషణా లెల్లనైతె
వాని కైశ్వర్య చిహ్నమై పరిఢవిల్లె 19

ఆణిముత్యాల గొడుగు పైనమరియుండ
వేగ వింజామరంబులు వేయుచుండ
భద్రగజముపైఁ గూర్చుండ వరుఁడువేడ్క
త్వరగ పెండ్లి వారింటికి తరలివచ్చె 20

అటువచ్చిన గణరాజ వంశతిలకు
సమర వీరరాజంతట సరస వరుని
గేశయాత్మయు తిలకుఁడౌ క్షితిపుఁడపుడు
దూరమువనె గని తనంత చేరఁబోయి
పెండ్లిపందిరి కింటికి వేగతెచ్చె 21

అంత రాజపుత్త్రుఁడు మండపమ్మునందయున్న
పూర్ణచంద్రాస్య నా రాజపుత్త్రిఁజూచె
హస్తమున విలాసముగ పుల్లాబ్జమూని
కాంతి విరజిమ్ము వారిధి కన్యఁబోలె 22

దేహకాంతుల వెన్నెలల్ దెసలఁజిమ్ము
నా నృపాత్మజ యుత్కంఠతోనె చూచు
రాజసుతని యానంద సాగరంబు
పొంగిపార్లి గట్టులు దాటి నింగిముట్టె 23

ముత్తయిదువలు చేయించు పుణ్యమైన
పనులన్నియు వారు చెప్పినటు చేసి
పెండ్లికూతురుతోపాటు పెండ్లికొడుకు
పెండ్లిపందిరి దరినున్న వేదికరిగి 24

హవిసులంద్రకి జ్వాలలు పరుగ నగ్ని
ఎదుటఁ గూరుచుండి యా పురోహితుఁడు తాను
నూతన వధూవరులచేఁ బ్రీతితోడ
నింకఁ జేయఁదగునవి చేయించె సరిగ 25

గుణమణి యనియా నృపసుతు తనువదెల్ల
మెండు పులకాంకురములచే నిండెఁగాని
కంఠమున నుండి విపుల వక్షంబుదాఁకఁ
గ్రాలు హారమాల కేసరాళి గప్పివైచె 26

తనుగొనఁగోరి ముందునకుఁ గ్రమ్మఁగఁ గ్రక్కున సాగిపోయి పి
గ్గున పెను పెన్నకున్ మరలి కొండొకచోటున నిల్చిపోయి యా
యువతిని నాపె క్రీఁగనుల యందులదూపుల నాద్యశస్త్రికన్
వెనుకకుఁ బోవలేవు మరి వెంటని సాగక యూగులాడితిన్ 27

వ॥ ఈ విధముగా పాణిగ్రహణ మహోత్సవమైన పిదప ప్రియురాలైన యశోదతోఁగూడ గిరి వర్ధమానుడు తన యత్తమామలకు తల్లిదండ్రులకు తక్కుగల పెద్దలకు నమస్కరించి వారి యాశీస్సులబొంది సమస్త బంధువర్గములు అభినందించుచుండ సమరవీర రాజధానివదలి నిజరాజధాని చేరి పురవీధుల మారేగుచుఁ ప్రదక్షిణముచేయు సమయమున ఆ నూతన దంపతులఁ జూచు వేడుకలో నాదలముతో నా పురసుందరుల విలాస చేష్టలి విధముగ విలసిల్లినవి.

### వధూవరులను జూచు పురసుందరుల విలాసచేష్టలు

చెలువమిన్న యొక్కర్తు కొంకిగురుఁగేల
సెలుపఁ దామరపూదండ నిల్చెదాల్చి
స్వయముగవరించు కోర్కెతో బలెను దొరగ
రాజధానిలో మెల్లమార్గంబు దరిసె 34

వరుని వధువును కనుతివ్వ కొక
పరయు కంటికి కజ్జగ్గు నెంతి
నీలిగాటుక దురిచి విశాల నేత్ర
యొకతె కిటికీదరికి వేగనురికివచ్చె 35

నగలు పెట్టుకొని యొకరిన్ కొర్లచేత
కప్పురమొద నా [illegible]
[illegible]
నగలు దాల్చక యొ కిటికీ దరిసె నొకతె 36

విప్పి వాసించు దీనిని [illegible]
దాలిచి [illegible]
బాధపెట్టవద్దనుచు [illegible] నొకతె
చెప్పులన్ దీసివేసి కిటికిచేరె త్వరగ 37

పెండిలి మహోత్సవ సముద్రవీచి నేర్పు
నదుల శక్రక్రమము లీలనదలఁ బోలె
వరుఁడు వధువుతోఁ జాటుగా వహ్నిచుట్టు
మూఁడుసార్లు ప్రదక్షిణములఁ నొనర్చె 28

అది పరమేశ్వరుఁడ్ జూడని యింపుగులుక
రూపుదాల్చియున్న వధూవరులను జూచి
హోమవహ్ని ప్రదక్షిణ త్కోటిరయిం
వంకయిడి తల వంచించి వలెను మెచ్చె 29

నృపతిపుత్రిక తన పురోహితుఁడు చెప్ప
అగ్నిపైని పేలాలను వపుడుఁ జల్లె
చివురు దొడిగిన తియమావి చెట్టుపైని
గాలికల్లాడు తీవియ పూలు వోలె 30

తొరగ జయులుదీక్షిత హోమ ధూమపంక్తి
ఆమె మోము తామరపువ్వు నంటియుండె
క్రొత్తదియు నీలిదియు ధ్రుమగుచ్ఛయుక్తమైన
తమ్మితూడు రూపంబును దవరియుండె 31

హోమవహ్నినుండియు లేచు ధూమపంక్తి
వరునిపాణిని గ్రహించి వ్యప్పజ్జైన
ఆమె మోము నందంబియు నంద్గగించె
పద్మముఖం దిగ్గు తుమ్మెద బారుబోలి 32

హోమవహ్నినుండియు లేచు ధూమపంక్తి
నేలకతి క్రమంబుగ నధికేషములు
వలచు శాఖాశ్రమలకు ముఖ్య వరునిమల్లి
వాడు నల్లకలువవలె వెలిగెఁ మిగులఁ 33

యశోధా కర్షణముల విహారములు

విస్మయంబున జిహ్వయే చేయుటిట్లు-
పద్మములకు మిత్రుఁడయ్యె నీ-హారి కనుల
యుతని యంగము లందెల్లఁ బ్రతిఫలింప
నతఁడు సాక్షాత్తు తగి సహస్రాక్షుఁ డయ్యె॥ 44

ఎచట నెచటకై తె కుమారు డెల్ల చూచె
నంగనలు కనుచూపుల నంపినారొ
అచట నచటనె కల్హారంబు లనెడు చిగురు
పొలఁచేలరి వారంటఁ బడిరి మిగుల 45

కదలి మొదలకుందను విస్ఫ కనుతలోడ
నాతురతఁ జూడు పూఁబోండ్లయాత్మ జాత్రి
కోవఁ గొత్తినదివలెఁ దఱ్ఱుకుప్పమూర్తి
వనితల ప్రతియొక్క హృదిలోపలను తోచె॥ 46

అపుడొకతె యొల్ల మెయిఁ బులకాంకురముల
నింపి కన్నుఁ బాటములతోడ నేమికేడ
కనని చేతిలోని విలాస కమలముపుడు
కనులమూసి యాఘ్రాణించె మునిఁగి ప్రీతి॥ 47

మహిత వశీకరణపు సిద్ధ మంత్ర మతను
కడనె మది యుపదేశంబుగని జపింపఁ
దలఁచి ముక్తాక్ష మాలికం బలెను నొకతె
పాడి ముక్తాఫలసరము ద్రిప్పంగఁ దొడఁగె॥ 48

చిలుక ముక్కుఁబోలిన గోట చివరచేత
కొనకుదుమన్న మొగలిపూఁ రేకు
వలు నొకతె సన్నగీతలు వ్రాయఁ దొడఁగె
వానికిన్ స్మర లేఖలు వ్రాయు దానిఁబోలె॥ 49

బొమ్మగీయు చిత్రఫలకమ్ములను బుంచెఁ
జిపురుఁ గేలన ధరియించి చెలువ యొకతె
తనదు బొమ్మను గీసి యాతనికి నీయ
యత్నమును జేయు పట్టుల నలరియుండె॥ 50

సంతతము క్రింద పడుచున్న స్మరుని పుష్ప
ములుకుల పరాగవర్షాలఁ గలుషమైన
యుదియు తోఁచెను నట నొక సుదతిచూపు
వెలికి వెదజల్లు కన్నీళ్ళ గందియాయె॥ 51

మఱియు నొక్కతె గగుర్పాటుచే నందమునిను గండపాళికలపై మనోభవుని చిత్ర గృహప్రవేశమున మొలకలు పుట్టిన మంగళ పాలిక వలె విరాజిల్లినది. ఆకర్ణాంతముగా లాగిన శరాసనముగల మదనుని బాణ పుంఖముల తెక్కలగాలిచే వలె విసరఁబడుచు నాడుచున్న యుత్తరీయము గలిగి యొకతె కంపించెను. ఐయుల వెడలిన వేడి చెమట బిందులచేఁ తడిసినదై యొకతె దూరముగా లాగఁబడిన చెఱుకువింటి తీవియుండి వెడలు ముత్యాల వరుసల సంకులితమై యుండెను. మనోవీధియందుఁ బ్రవేశించిన మదనునిచే చిమ్మఁబడిన పొడి పరాగజాలములచేత కలిత విగ్రహము గలదివోలె నొక్కతె ఎక్కువగా వివర్ణభావమును పొందెను. మఱియు నా పుర సుందరులిట్లు ఆ దంపతులను గూర్చి యనుకొనఁ దొడఁగిరి. కులగిరి వలె శ్రేష్ఠుఁడైన పరమ సుందరుఁడైన యీ కుమారుని భర్తగాఁ బొంది యీ బింబాధర యితర జన్మలలో నెంత యుగ్రమైన పుణ్యము జేసినదో గదా, అమృతముల ప్రక్షాళితమైన చంద్రబింబమును లక్ష్మికి నివాస స్థానములైన పద్మములను పూర్వము సృజించుచు సుందరవస్తు నిర్మాణ నైపుణ్యమును అభ్యసించి పిదప విధాత ఈ వదనమును తీర్చి దిద్దెను గాఁబోలు. భువనత్రయ నిర్మాణాంశములో ద్రోగుచేసి ప్రోగుచేసి సమర్పించిన సౌందర్యపు ముద్దచే పద్మగర్భుఁడు బహుశా ఈ యువరాజును నిర్మించియుండును. గడియవలె దీర్ఘమైన బాహువులు గలిగి మూఁడు లోకములచేఁ గోరఁదగిన శోభగల యీ యువకుని చూచుటకు లోకత్రయ యక్షుఁ దగు బ్రహ్మ మనసుపడు పదివేల కన్నులను నిచ్చి యుండవలెనసది మఱి

యెందుకట్లు ఇచ్చినాఁడుగాఁడు వీని వదనామృత రశ్మి బింబమునుండి బయలుదేఱిన సౌందర్యామృతమును ఉపయోగించుటవలన నెవరి నేత్ర యుగము ఈ జన్మలోనే అనిమేషభావమును బొందకుండును" అని యిట్టి యుదారములైన పురసుందరుల వాక్యములను వీనులవిందుగా ఆలకించు చున్న నా గుణవంత ప్రదీపకుఁడైన రాజపుత్రుఁడు ఇంద్రగామును పట్టణమును ప్రదక్షిణముచేసి రాజాంతఃపురమును ప్రవేశించి దూరమునుండి వంగిన శిరస్సుతో అంజలి ముకుళించి తన యర్థాంగితోఁగూడి తదు సంతోషముతో పొంగిపొరలు తండ్రికి నమస్కరించెను. అపుడు సిద్ధార్థభూపతి యనుకూలరాలైన భార్యవనపు పొంది యిపుడు దూరముగావంగి నమస్కరించు చున్న కుమారుని శిరసెత్తి పైకెత్తి భుజపంజరముతోఁ బులకాంకురములు నిండిన గాత్రముగలవాఁడై యాదరముమీఱ గాఢముగాఁ గౌగిలించుకొనెను.

ఆవేళ బంగారు పళ్ళెరాలందు వెలఁగు
ముద్ద కర్పూరంపు దీపములను దాల్చి
ముత్తయిదువలు భద్రాసనమునను నున్న
నృపతి సుతునికి నీరాజనాలిడిరి ప్రీతి 52

అయిలన్ బెండిలియాడి విశ్వములఁ గీర్త్యర్థాసి స్థాపించి సం
తత పూర్ణ త్రిజగంబులన్ మనుప దీక్షన్ వద్యబంధించి యు
త్కట పుణ్యంబులఁ గూర్చు పుత్రుఁగనుచున్ వ్యాపించ నానంద సం
పదతో లోఁదలంచె స్తోత్రమును లమ్మున్ శత్రుముక్తమ్ముగా 53

ఇది

రెండవ అశ్వాసము

———

# వర్ధమాన మహావీరుడు

## మూడవ యాశ్వాసము

### యశోదా వర్ధమానుల విహారములు

వర సౌభాగ్యమునందు నూత్న వయసున్ హర్షించు దేహాన భూ
వర పుత్రుండు నిసర్గ సుందర సముద్యద్దివ్యాంగియౌ నా యశో
ద, దమింపన్ కలికాల నిందుర్యోధబు–ర్ధదశ్రిస్య నాదాంత రో
దరిభాగారయుల మందరోత్త పడుతన్ హాస్యోక్తిఁ దేలెన్ దమిన్ 1

మఱియున్ సర్వము దైవకంబుగల యూజ్ఞ నాథుఁడత్యంత సుం
దర నాత్మోజ్జ్వల యౌవనంబున మహా సంతోషమునం బ్రేమ గ్రో
మ్మరు యోగ్యాత్మజునిన్ ముహూర్తవశమున్ గాంచి కొల్వన్ నిరం
తరయోగ్యంబగు మూఁడు మేడలు వడిన్ గట్టించెఁ బ్రీతిన్ మదిన్ 2

ఆశేఁదా సౌధములందుఁ జిత్రతర విన్యాసాళి శోభాళి దన
ర్చు తలాలందును నవ్యరంగనలతోడ్ కోటిల్లు వారాంగనా
తతిఁ లాసించు విలాస నృత్య గతులన్ దర్శించుచున్ వైహా
స్యపరిణావన్ విహరించె భోగములచేఁ జిత్తంబులాగం గదన్ 3

మందుబిందల మాయు మహితాతప జ్వరము
 చల్లని జలముల శాంత పఱచి
సకల వనంబులఁ జరియించు నెమిళుల
 కదయు నృత్యములు నేర్పు గురువై యగుచు
ఘనవాతములచేఁ గాలు మేఘంబుల
 దిక్కుదిక్కులఁ బంపి దీప్తి గనుచు
నల్లని నింగియున్ నల్ల బ్రాచు విడుచు
 ఋఋపంబువలె మేము తలముగముచు 4

ఎలమి గూర్పు వర్షాకాల మెగుదెంచఁ
గని విహార మండపమెక్కి కాంతశోద
ఒక్కతరి వర్ధమానుఁ డువిదకంత
జలదములఁ జూపి వర్ణింపసాగె ప్రీతి॥ 5

అటు సరోజాక్షి! వీక్షింపుమీ మొయిళ్ళు
ఎటుల జలధి నీళ్ళఁ గనుచుండనే పారించె
ప్రబల గగన విలాస దర్పణమునందుఁ
జొచ్చుఁగువలయు బింబాల సొంపుగాంచె॥ 6

వంగు కనుబొమ్మ కలదాన! వర్షలక్ష్మి
మెఱపుఁ దీవెల పదకల మిగులఁబూని
క్రొవ్వుచేసిన కాటుకఁ బోలు మబ్బు
దొంతరల నింగి పాత్రమున్ బంతరించె॥ 7

చిరముగఁ బ్రవాసమేగి వచ్చిన పయోద
పాంథుఁడపుడె క్రొత్తగ విప్పు వాగ చిక్కి
దీసిన కురుల జడలట్లు దీప్తి చెంది
కాఱుమబ్బుల మాలలు గానిపించు 8

వేసవి నివ్వెరాల్పిన బయల్ దేశిన
పొగలట్లు మేఘముల్ పొదలె మింట
ఇంద్రు లీలిని వార్ధి యొదవాగి తెక్కల
సెగురు కొండలభోలె నిపె మొగిళ్ళు
మెఱపుఁ దీవెల నిండు మేఘాంబరము, తుదిన్
బగడాల బురదల వార్ధిఁబోలు
వని నృత్యములు సల్పి ధ్వనిశేయు నెమిళుల
మెఱపుఁ గండ్లిడి మేఘుఁడు తమి మెచ్చు 9

నెమిళులున్ బాకలూది సర్పములఁబట్టి
పెద్ద కేకవేయుచుఁ బురుల్ విప్పియాడు
వర్షఋతువు కంసారి మబ్బునెడుగీటు
రాతి గీయు బంగరుగీత గాఁ మెఱపు॥ 10

కావ్యదేహంబొ మలినమై పరిధవిల్లు
నాదు మానసమొ విరుద్ధమై దనర్చు
అనుచు మెఱసెడి మెఱపువంకను వెలింగి
మబ్బు విడఁదీసి చూపునాకాన్కఁ దోచు॥ 11

పరశుల గిరి శృంగములందు మెరపులగలఁ
గూడియున్న మేఘముల పంక్తులును, ధరణి
మోయుచును నాలుగు సముద్రములకు మధ్య
దగు వరాహపు వంపు కోరలను బోలు 12

విస్మయశ్రీ గలిగ దానవీర్య మొప్పి
మూఁడులోకాల గెల్చి నీ మొగిలురాజు
పైకి నెత్తిపట్టి విజయధ్వజములేమొ
యనఁగఁ దరళాక్షిరో! మెఱపు లవిగో మెఱయు॥ 13

హంసలను దోలెడి పేత్రయుష్టు లగుచు
ప్రోషితుల భయపెట్టఁగన్ లోలనయన!
ద్రివ్య కేళి ప్రేష్యులు వోలె దీప్తిచెందె
నీ మెఱపుఁ దివెలాకాశ సీమయందు॥ 14

ప్రియా! చూడు. ఈ మెఱపుతీగ యను నారిఁగూర్చి యింద్రధనుసు అను వింటిని లీలగాఁగొని వర్షా ఋతువనెడి కిరాతుఁడు శర (=బాణ, జల) ప్రహారములచే భూమిని పుండరీక (=పద్మము- వ్యాఘ్రము) శూన్యముగా నెట్లు చేయుచున్నాడో, సర్పములను నెమిళ్ళు కక్కిన మణులవలె నీయార్ద్ర ప్రచండమైన వర్షాధారలచేఁ గొట్టఁబడిన రత్నగర్భయగు భూమిలోనుండి చిమ్మఁబడిన రక్తోత్పలఖండముల కాంతులనెట్లు అధికముగాఁ జిమ్ముచు

న్నవో. అదిగో శరత్కాలపు రాత్రివేళ యందలి యాకాశమువంటి క్రొత్త
వచ్చని పచ్చిక బయళ్ళపైని నిండుకొనుండలో తెల్లని నక్షత్రములవలె యా
యార్ద్ర పురుగులు ఎట్లు ప్రాకుచున్నవో చూడు. భూమ్యాకాశములకు మధ్య
స్థలము ఎంతదో కొలుచుటకు బ్రహ్మ పంపిన కొలత్రాళ్ళవలె నీ నీళ్ళధార
లెట్లు మేఘములనుండి పడుచున్నవో. చకోరాక్షీ! ఇటుచూడు ఎక్కువగా
బకబకమని వాగు కొంగలతో ఈ మేఘమాలిక శంఖములదాల్చి వెలకు
విలాసిని ప్రయాణమునకు జయభేరిని ప్రయోగింప నగుచున్నది. అదిగో
అక్కడఁ గాఱుమబ్బులనెడి యేనుఁగులు కొంగల యొయ్యారమువంటి
శంఖకంఠములుగలవై ఘీంకారములనెడి యుఱుములతో వప్రక్రీడకుఁ బోలె
కొండలమీఁదికెట్లు వంగుచున్నవో. ఇటు దిక్కాంతలు మెఱపులనెడి సంపెంగ
దండలు ధరించి యింద్రధనస్సు లనెడి యందములైన శిరోభూషణములతోఁ
గాత్రనీతిధారలుగల మేఘమాలలవంటి పిచికారి గొట్టములతో నటులు ఒకరిపై
నొకరెట్లు నీళ్ళు పోసికొనుచుండిరో. గ్రీష్మమును జయించి యాకాశ భువన
మును ఋతు సార్వభౌముఁడగు వర్షాఋతు చక్రవర్తి ప్రవేశించుచుండఁగా
ఘనులు (మేఘములు గొప్పవారును) కట్టిన తోరణ మాలికలవలె నీ యింద్ర
ధనుస్సులెట్లు విలసిల్లుచుండెరో. మేఘమనెడి యేనుగు చలితులనెడి గండ
ముల దురదఁబోవుటకై దిగంత భిత్తులను రాచుకొనఁగా రాలినవివలె ఈ
వడగండ్లు చెల్లాచెదరైన నక్షత్రములవలె తెల్లని ఛాయల రంగుగలిగి ఇదిగో
ఇటుపడుచున్నవి. మేఘాల నీళ్ళతోపాటు ముత్యములను గూడ సముద్రము
నుండి తీసికొని తిరుగఁ జిమ్ముచున్నవివలె ఈ వడగండ్ల మిగులఁ బ్రకాశిం
చుచున్నవి. ఆకాశమండలమున మెఱపుల పుంజములనెడి యగ్నివర్షముతో
నెట్లెట్లు విజృంభించుచున్నవో యుట్టలువలె పాంథులపాలిటి క్షణము మనస్సు
నందు మన్మథాగ్ని ధ్రువముగా విజృంభించుచున్నది. గ్రీష్మతాపముచే
మండిపోయిన వన స్థలి స్ఫుటమై కందళి (=పుట్టగొడుగు) అను చేయిచాచి
మనోహరములైన నెమళ్ళ కేకలచే మేఘుని జీవనమును (=నీళ్ళను, జీవి
తమును) ప్రార్థించుచున్నదివలె నున్నది. అడవి కడిమి పువ్వులను విక
సింపఁజేసి పూవుఁగింజల్కలపు పుప్పొడులను పసికొని యీ మంద మారుత
కిశోరములు అపియూది యలసిపోయిన నెమిళ్ళ నర్తకుల యాటల యుల
పటలను తోఁగొట్టుచున్నవి. విశాలాకాశవీధిలో నిట్టటు సంచరించు మేఘ
ములనాలి ధూళులవలె మందముగా జలకణములు పడుచున్నవి. మెఱపు

ఆకాశమండలమును పిలువఁగా నవవైద్యుతాగ్నిని సాక్ష్యముగానుంచి అల ఋతువనెడి పురోహితుఁడు నది వధువులను పిలిచి వారి గ్రహణమును చేయించుచున్న వాఁడువలె నుండెను. అమృతముల ద్రవింపఁజేసి సర్వ సంపదలను గలిగించు నావర్షాకాలమె కనుక లేకపోయినచో ఈ యశేష భూమండల మండలమును అన్నివిధముల గొడ్డురాలుగ యుండెడిదిగదా!

అని యిటుల ప్రియకోమల నదివధువుఁడు
వాగొనుచుకుండ మేఘంబు లాగొనుచును
సిగ్గుపడుచున్న యువిపోలె దిగ్వధూలను 15
విడిచి యటనుండి మాయమై వెడలిపోయె॥

దిక్పతులు పూసికొనెడి నేతిదగు పూఁత
రాజహంసలు విహరించు రాజవీధి
పద్మినుల యౌవనంపు విభ్రమపులీల 16
యయిన శరదృతువట విజయంబు చేసె॥

తను విలాస సంపదల సజ్జనన మొంది
వరబలాక లొప్పు మెఱపుఁ బ్రణయురాలి
విరహమునఁబోలె మౌనంబు విన్నఁదనము 17
పొంది మేఘులు వెళ్ళెఁబోయి చనిరి॥

అడఁగిన స్వగుణముల వెల్లడి యొనర్ప
లజ్జపడి వర్షకాలముల్ క్షయముపొంద
అమల దిగ్భ్రాగముల మోదపోషకములట 18
రాజహంస మండలములు ప్రకటమయ్యె॥

అధిక మత్తుప్రకతగల రాయంచ పెండు
శ్రవణములకు బాధ యిడు కోలాహలంబు
విని వియోగినుల తరుణీ జనము నిండ 19
పలుకుఁ గ్రౌంచరంధ్రకతుని పరశురాము

యశోదా వర్ధమానుల వివాహము

వెలుఁగ యశోదం జెల్లి పుష్పాస్త్రు ది
వ్యాత్మ పరిమళ మార్గములుఁగ నెయ్యె
మదియుంతు నెక్కుంటుదము విజృంభించ
నేగపన్ వాకలు: నేర్తు దాంగి
సకల కళానిధీర పంక్తికలఁ గా
పేయుఁ గుముద శ్రేణిగఁ గొత్తె
ద్విజరాజాఁగని ఎఱ్ఱ పెదపట్టు పేన్నెల
మునుగుతో దిక్కాంత మురిపెమూపె 20

